తెలంగాణ
మరువదు

- మా హృదయాల్లో మీస్థానం శాశ్వతం
- మన్మోహన్‌సింగ్ మృతిపై ప్రముఖుల దిగ్భ్రాంతి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం
- మౌనమునికి కేంద్ర కేబినెట్ నివాళి
- రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాని, సోనియాగాంధీ శ్రద్ధాంజలి
- ఏడు రోజులపాటు సంతాప దినాలు
- రేపు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

03

అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

శుక్రవారం 27, డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :275 | పేజీలు :06

దారుణం

- రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి
- అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టిన బుల్లెట్ బైక్
- మద్యం మత్తే ప్రమాదానికి కారణం !
- హైదరాబాద్ మాదాపూర్‌లో ఘటన

నిర్లక్ష్యం!

- కొన'సాగు'తున్న 163 జాతీయ రహదారి విస్తరణ, అభివృద్ధి పనులు
- మొదలైనప్పటి నుంచి గడువు ప్రకారం పనులు జరగని దుస్థితి
- గడువును ఏడాది పొడిగించినా పనుల్లో పెరగని స్పీడ్
- ఇప్పుడిప్పుడే వంతెనల నిర్మాణ పనులు ప్రారంభం
- మల్లంపల్లి కెనాల్ పై ఇంకా మొదలుకానీ బ్రిడ్జి పనులు

- పెండింగ్ లో కటాక్ష పూర్ వంతెన నిర్మాణం
- గుంతలు పడిన చోట రోడ్డుపై వాహనాల సర్కస్.. ప్రయాణికులకు చుక్కలు
- రూ.208 కోట్ల హనుమకొండ-ములుగు హైవే పనులపై తీవ్ర నిరసన

హైదరాబాద్– భూపాలపట్నం 163 జాతీయ రహదారిలో హనుమకొండ జిల్లాలోని ఆరెపల్లి నుంచి ములుగు జిల్లాలోని గట్టమ్మ టెంపుల్ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం కమ్ముకుంది. మొదలైనప్పటి నుంచి ఈ పనులు నిర్దేశిత గడువు ప్రకారం జరగటం లేదు. నత్తే నయం అనే రీతిలో పనులు కొన'సాగు'తున్నాయి. పూర్తి చేయడానికి కాల పరిమితి గడువును ప్రభుత్వం పొడిగించినప్పటికీ ఈ పనుల్లో వేగం కనపడటం లేదు. అంతేకాదు పొడిగించిన గడువు సమీపిస్తున్నప్పటికీ వంతెనల నిర్మాణ పనులు ఆరంభ దశలోనే ఉన్నాయి. ఎస్సారెస్పీ కాలువలపై నిర్మించాల్సిన మూడు వంతెనల్లో రెండు వంతెనల నిర్మాణ పనులు ఇప్పుడిప్పుడే మొదలయ్యాయి. మరో వంతెన నిర్మాణ పనులు ఇంకా మొదలే కాలేదు. ప్రధానంగా ఈ నేషనల్ హైవేలో కీలకమైన కటాక్షపూర్ చెరువు వద్ద వంతెన నిర్మాణం పెండింగ్ లో ఉంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. విస్తరణ, అభివృద్ధి పనులు కూడా పూర్తి కాకపోవడంతో అద్వాన్నంగా మారిన ఈ రోడ్డుపై ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. గుంతలుగా ఉన్న కొన్నిచోట్ల వాహనాలు సర్కస్ చేస్తున్న పరిస్థితి నెలకొంది. – అక్షర దర్బార్, హనుమకొండ

02

ఆ క్వారీలో ఇసుకారాజ్యం..!

- అధికారులను శాసిస్తున్న ఆ ఇసుక కాంట్రాక్టర్
- దర్జాగా ఎక్స్ ట్రా బకెట్, లోడింగ్ ఛార్జ్ దందా
- హద్దులు దాటి ఇసుక తవ్వకాలు...?
- అడుగంటిపోనున్న భూగర్భ జలాలు
- అన్నారం బ్యారేజీకి ముప్పు వాటిల్లేనా..?
- చోద్యం చూస్తున్న టీజీఎండీసీ, మైనింగ్ అధికారులు

05

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం పరిధిలో నడుస్తున్న ఓ ఇసుక క్వారీలో ఇసుకా రాజ్యం నడుస్తోంది. వారికి నచ్చినట్లుగా నిబంధనలను గాలికి వదిలేసి ఇష్టారీతిగా క్వారీని నడిపించుకుంటున్నారు. ఇసుక క్వాలిటీ బాగుండడం అడిగి వారే లేకపోవడంతో సదరు కాంట్రాక్టర్ తగ్గేదేలే అంటూ స్యాండ్ మాఫియాను పెంచిపోషిస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

– అక్షరదర్బార్, కాటారం

బాబోయ్ పులి

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని కోనాపూరం అటవీ ప్రాంతంలో పులి అడుగులను పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు

- వరంగల్ జిల్లాలో కలకలం
- నల్లబెల్లి మండలం రుద్రగూడెం శివారులో కదలికలు
- పాదముద్రలు గుర్తించిన అధికారులు
- పులి కోసం కొంతకాలంగా ఫారెస్ట్ ఆఫీసర్ల వేట
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు
- ఇటీవల కొమురంభీం, ములుగు, భద్రాద్రి జిల్లాలోనూ అలజడి
- వణికిపోతున్న ఏజెన్సీ పల్లెలు

06

- కాటారం మండలంలో వరుస ఘటనల కలకలం
- కాటారం లో వ్యక్తి దారుణ హత్య

04

భూ తగాదాలో మరో ప్రాణం బలి

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

- మొదలైనప్పటి నుంచీ గడువు ప్రకారం పనులు జరగని దుస్థితి
- గడువును ఏడాది పొడిగించినా పనుల్లో పెరగని స్పీడ్
- ఇప్పుడిప్పుడే వంతెనల నిర్మాణ పనులు ప్రారంభం
- మల్లంపల్లి కెనాల్ పై ఇంకా మొదలుకాని బ్రిడ్జి పనులు
- పెండింగ్ లో కటాక్ష పూర్ వంతెన నిర్మాణం
- గుంతలు పడిన చోట్ల రోడ్డుపై వాహనాల ఎక్సర్ సైజ్.. ప్రయాణికులకు చుక్కలు
- రూ.208 కోట్ల హనుమకొండ- ములుగు హైవే పనులపై తీవ్ర నిరసన

దామెర మండలంలోని ఓగ్లాపూర్ వద్ద ఎస్సారెస్పీ కెనాల్ పై వంతెన నిర్మాణానికి మొదలైన పనులు

నిర్లక్ష్యం!

కొనసా....... గుతున్న 163 జాతీయ రహదారి విస్తరణ పనులు

అక్షరదర్బార్, హనుమకొండ : హైదరాబాద్– భూపాల పట్నం 163 జాతీయ రహదారిలో హనుమకొండ జిల్లాలోని ఆరెపల్లి నుంచి ములుగు జిల్లాలోని గట్టమ్మ టెంపుల్ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం కమ్ముకుంది. మొదలైనప్పటి నుంచి ఈ పనులు నిర్దేశిత గడువు ప్రకారం జరగటం లేదు. నత్తే నయం అనే రీతిలో పనులు కొన'సాగు'తున్నాయి. పూర్తి చేయడానికి కాల పరిమితి గడువును ప్రభుత్వం పొడిగించినప్పటికీ ఈ పనుల్లో వేగం కనపడటం లేదు. అంతేకాదు పొడిగించిన గడువు సమీపిస్తున్నప్పటికీ వంతెనల నిర్మాణ పనులు ఆరంభ దశలోనే ఉన్నాయి. ఎస్సారెస్పీ కాలువలపై నిర్మించాల్సిన మూడు వంతెనల్లో రెండు వంతెనల నిర్మాణ పనులు ఇప్పుడిప్పుడే మొదలయ్యాయి. మరో వంతెన నిర్మాణ పనులు ఇంకా మొదలే కాలేదు. ప్రధానంగా ఈ నేషనల్ హైవేలో కీలకమైన కటాక్షపూర్ చెరువు వద్ద వంతెన నిర్మాణం పెండింగ్ లో ఉంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. విస్తరణ, అభివృద్ధి పనులు కూడా పూర్తి కాకపోవడంతో అధ్వాన్నంగా మారిన ఈ రోడ్డుపై ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. గుంతలుగా ఉన్న కొన్నిచోట్ల వాహనాలు సర్కస్ చేస్తున్న పరిస్థితి నెలకొంది.

- రూ.208 కోట్లతో అగ్రిమెంట్

163 జాతీయ రహదారిలో హనుమకొండ– ములుగు మధ్య ఆరేపల్లి నుంచి గట్టమ్మ టెంపుల్ వరకు 29.5 కిలో మీటర్ల రోడ్డును విస్తరించి అభివృద్ధి పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం మూడేళ్ల క్రితం నిధులు మంజూరు చేసింది. అధి కారులు టెండర్ల ప్రక్రియ నిర్వహించి 29.5 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులతో పాటు ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ చెరువు వద్ద వంతెన నిర్మాణం తోపాటు ములుగు జిల్లాలోని మల్లంపల్లి మండల కేంద్రం వద్ద, హనుమకొండ జిల్లా దామెర మండలంలోని ఓగ్లాపూర్, ఊరుగొండ గ్రామాల వద్ద ఉన్న ఎస్సారెస్పీ కెనాల్స్ పై వంతెనల నిర్మాణం కోసం ఈ పనులు పొందిన కాంట్రాక్టు సంస్థ రూ.208 కోట్లతో అగ్రిమెంట్ చేసుకుంది. ఈ పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం రెండేళ్ల గడువు ఇచ్చింది. ఈ కాల పరిమితి గత జూలై నెలాఖరుతో ముగిసింది. పనులు పూర్తి కాకపోవడం వల్ల ప్రభుత్వం గడువును మరో ఏడాదిపాటు పొడిగించింది. అంటే వచ్చే జూలైలోగా ఈ 29.5 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులతో పాటు కటాక్షపూర్ వంతెన, మూడు కెనాల్స్ పై బ్రిడ్జిలు నిర్మాణం పూర్తి చేయాల్సి ఉంది. అయితే పొడిగించిన గడువు సమీపిస్తున్నా, కేవలం మరో ఏడు నెలలు మాత్రమే మిగిలి ఉన్నా ఇప్పటివరకు ఈ రోడ్డుకు సంబంధించిన నిర్దేశిత పనుల్లో కేవలం 65 శాతం మాత్రమే జరిగినట్లు తెలిసింది. రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు కూడా కొన్నిచోట్ల పెండింగ్ లో ఉండటం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతలు ఏర్పడిన చోట వాహనాలు సర్కస్ చేస్తుండటంతో తమకు చుక్కలు కనపడుతున్నాయని వాపోతున్నారు. ఈ రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనుల పట్ల అధికారులు, కాంట్రాక్టర్ల తీరును తీవ్రంగా నిరసిస్తున్నారు.

- కటాక్షపూర్ వంతెనపై కొత్త ప్రతిపాదన

ఆరేపల్లి– గట్టమ్మ టెంపుల్ మధ్య నిర్మించాల్సి ఉన్న మొత్తం నాలుగు వంతెనల్లో కొద్దిరోజుల క్రితం ఓగ్లాపూర్, ఊరుగొండ గ్రామాల వద్ద ఉన్న ఎస్సారెస్పీ కెనాల్స్ పై బ్రిడ్జిల నిర్మాణ పనులు మొదలయ్యాయి. వీటి నిర్మాణానికి ఆరు నెలల గడువు పట్టే అవకాశం ఉంది. ఇవి పూర్తయిన తర్వాతే మల్లంపల్లి వద్ద ఉన్న ఎస్సారెస్పీ కెనాల్ పై బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఈ లెక్కన వచ్చే జూలై వరకు ప్రభుత్వం పొడిగించిన గడువులోపు ఈ రోడ్డు విస్తరణ, అభివృద్ధి, వంతెనల నిర్మాణ పనులు పూర్తయ్యే ఛాన్స్ లేదని స్పష్టం అవుతుంది. అంతేకాదు కటాక్ష పూర్ చెరువు వద్ద నిర్మించాల్సి ఉన్న వంతెన నిర్మాణంపై నిర్ణయం ఇంకా పెండింగ్ లోనే ఉన్నట్లు తెలిసింది. ఈ రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు చేసిన సమయంలో ఇంజనీర్లు కటాక్షపూర్ చెరువు వద్ద 100 మీటర్ల పొడవు వంతెన నిర్మించాలని అంచనాలు వేశారు. అయితే ఇక్కడ ఉన్న ప్రగతి సింగారం రోడ్డుకు కనెక్టివిటీ ఉండకపోతుండటం, కొద్ది నెలల క్రితం కురిసిన వర్షాల వల్ల ఎక్కువగా వచ్చిన ఫ్లడ్ తూ వంతెనను 120 మీటర్ల పొడవు నిర్మించాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. దీంతో ప్రగతి సింగారం రోడ్డుకు కనెక్టివిటీ ఉండేలా కటాక్షపూర్ చెరువు వద్ద 120 మీటర్ల పొడవుతో వంతెన నిర్మాణానికి ఇంజనీర్లు ప్రతిపాదనలు చేసి కేంద్ర ప్రభుత్వం ఆమోదం కోసం ఇటీవల ఢిల్లీకి పంపినట్లు తెలిసింది. ఈ ప్రతిపాదనలకు ఆమోదం రావాల్సి ఉంది. ఆ తర్వాత ఈ వంతెన పనులను కూడా ప్రస్తుతం ఈ రోడ్డు పనులు చేస్తున్న కాంట్రాక్టు సంస్థకే అప్పగించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. మొత్తానికి ప్రభుత్వం పొడిగించిన గడువు ప్రకారం వచ్చే జూలై వరకూ ఈ రోడ్డు విస్తరణ, అభివృద్ధి, వంతెనల పనులు పూర్తికావనేది వెల్లడవుతుంది.

హనుమకొండ – ములుగు మధ్య నేషనల్ హైవేపై ఊరుగొండ వద్ద ఏర్పడిన గుంతలు

కానిస్టేబుల్ వేధింపులు

- పీహెచ్ డీ విద్యార్థిని బలవన్మరణం
- చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య
- ముగ్గురు నిందితుల అరెస్ట్.. పరారీలో ఇద్దరు
- హైదరాబాద్ లో విషాద ఘటన

అక్షరదర్బార్, హైదరాబాద్ : నగరంలోని నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో విషాద ఘటన చోటు చేసుకుంది. ఓ కానిస్టేబుల్ వేధింపులు భరించలేక పీహెచ్‌డీ విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. ఉద్యోగం ఇప్పిస్తానని తండ్రి తీసుకున్న డబ్బు తిరిగివ్వాలని దీప్తిని వేధించడంతో మనస్తాపానికి గురైన ఆమె ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. పలువురు నిందితులు పరారీలో ఉన్నారు. వివరాల్లోకి వెళితే.. నాచారంలోని బాపూజీనగర్ సరస్వతీనగర్ కాలనీకి చెందిన పులివర్తి దీప్తి (28) హబ్సిగూడలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో ప్రాజెక్టు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. దీప్తి తండ్రి సంగీతరావు ఐఐసీటీలో పనిచేసి పదవీ విరమణ పొందారు. అయితే, సంగీతరావుకు డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బెల్లా అనిల్‌తో పరిచయం ఉంది. ఈ క్రమంలో అనిల్ భార్య అనితకు ఐఐసీటీలో ఉద్యోగం ఇప్పిస్తానని రెండేళ్ల క్రితం రూ. 15 లక్షలు తీసుకున్నారు సంగీతరావు. ఈ ఏడాది సెప్టెంబర్ వరకూ ఉద్యోగం ఇప్పించలేదు. దీంతో అనిల్ తన డబ్బు తిరిగివ్వాలని దీప్తిని అడిగేవాడు. డబ్బు తన తండ్రి తీసుకున్నాడని, ఆయన తమతో చాలా ఏళ్ల నుంచి కలిసి ఉండటం లేదని దీప్తి చెప్పినా వినిపించుకోలేదు అనిల్. అనిల్ తన భార్యతో నాచారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయించాడు. దీంతో దీప్తి, సంగీతరావుపై చీటింగ్ కేసు నమోదు చేశారు పోలీసులు. అనిల్, అనిత కోర్టులో సివిల్ దావా కూడా వేశారు. ఈనేపథ్యంలో అనిల్ వేధింపులు తాళలేక మనస్తాపానికి గురైన దీప్తి బుధవారంరాత్రి 10 గంటలకు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తల్లి వచ్చి చూసేసరికి విగతజీవిగా పడివుంది. దీప్తి ఫోన్ తీసి చూడగా.. అందులో సెల్ఫీ వీడియో ఉంది.

ఢిల్లీకి కేటీఆర్..

- రేపు మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరు
- నివాళులర్పించనున్న పార్టీ శ్రేణులు

అక్షరదర్బార్, హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు గులాబీ ముఖ్య నేతలు ఢిల్లీకి బయల్దేరారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ ఎంపీలు, పలువురు నాయకులు శుక్రవారం సాయంత్రం రాజధానికి వెళ్లారు. కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొని వీడ్కోలు పలకనున్నారు.

గ్రామీణ వైద్యుల పొట్టకొట్టొద్దు

అక్షర దర్బార్,శాయంపేట: గ్రామీణ వైద్యుల క్లినిక్ లపై ఐఎంఏ, నేషనల్ కౌన్సిల్ సభ్యుల పేరుతో దాడులు నిర్వహిస్తూ గ్రామీణ వైద్యుల పొట్టకొట్టొద్దని ఆ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు కర్రు సంపత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్వీకేకే ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గ్రామీణ వైద్యులు శక్తికి మించి వైద్యం చేయకూడదని సూచించారు. ప్రథమ చికిత్స పేరుతోనే బోర్డులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులను సన్మానించారు. జిల్లా ఉపాధ్యక్షులు మియాపురం శివుడు, పైడిపాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఆగస్టిన్, కోశాధికారి కడివెండి రమేష్, కరిమిళ్ళ వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు కానుగుల నాగరాజు, కార్యదర్శి అబ్బు జయపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శి శీను, సీనియర్ వైద్యులు హింగే భాస్కర్,రంగు శ్రీధర్, రమేష్, అక్రమ్, సమ్మయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

సంపత్ ను సన్మానిస్తున్న గ్రామీణ వైద్యులు

నివాళులర్పిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీలు

- మా హృదయాల్లో మీస్థానం శాశ్వతం
- మన్మోహన్‌సింగ్ మృతిపై ప్రముఖుల దిగ్భ్రాంతి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం
- మౌనమునికి కేంద్ర కేబినెట్ నివాళి
- రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాని, సోనియాగాంధీ శ్రద్ధాంజలి
- ఏడు రోజులపాటు సంతాప దినాలు
- రేపు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

తెలంగాణ మరువదు

అక్షరదర్బార్, హైదరాబాద్: మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్త, మహా నాయకుడు, సంస్కరణవాది అన్నింటికీ మించి గొప్ప మానవతావాది అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతితో దేశం ఒక గొప్ప నేతను కోల్పోయిందని సీఎం సంతాప సందేశంలో పేర్కొన్నారు. అగాధపు అంచుల నుండి.. అద్భుత ప్రస్థానం వరకు.. భారతీయ ఆర్థిక వ్యవస్థకు.. భాగ్యవిధాత.. మన్మోహన్ జీ.. మా హృదయాల్లో మీస్థానం శాశ్వతం అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ సమావేశాల కోసం నిన్న కర్నాటకు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ అక్కడి నుంచి ఢిల్లీ చేరుకున్నారు. నేరుగా మన్మోహన్ నివాసానికి చేరుకొని ఆయన భౌతికఖాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. మన్మోహన్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సానుభూతిని తెలియజేశారు. రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు. రేపు ఉదయం మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు.

తెలంగాణతో ప్రత్యేకమైన అనుబంధం : కేసీఆర్

భారత మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్‌కు తెలంగాణతో ప్రత్యేకమైన అనుబంధం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలిపారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు బీఆర్ఎస్ నేతలు హాజరై ఘన నివాళులర్పిస్తారని అన్నారు. ఈ మేరకు కేసీఆర్ ఇవాళ ప్రతిక ప్రకటన విడుదల చేశారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు గుర్తుచేశారు. కేటీఆర్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు బీఆర్ఎస్ పార్టీ ఎంపీల బృందం హాజరుకానుందని చెప్పారు. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ అమోఘమైన సేవలందించారని అన్నారు. మన్మోహన్ సింగ్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన తనకు వారితో వ్యక్తిగత అనుబంధం ఉందని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు.

మోదీ, కేంద్ర మంత్రుల నివాళి

మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ గురువారం కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన పార్థివదేహానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు. ఉదయం మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్న ప్రధాని ఆయన భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. మోడీతోపాటు అమిత్ షా, జేపీ నడ్డా సహా పలువురు కేంద్ర మంత్రులు కూడా మాజీ ప్రధాని మన్మోహన్‌కు నివాళులర్పించారు. అదే విధంగా ఢిల్లీలో ప్రత్యేకంగా భేటీ అయిన కేంద్ర కేబినెట్ మన్మోహన్ సింగ్‌కు ఘనంగా నివాళులర్పించింది.

దేశ ఆర్థిక వ్యవస్థ ఆధునిక నిర్మాత

మన్మోహన్ సింగ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు

అక్షర దర్బార్,శాయంపేట : భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఆధునిక నిర్మాతగా పేరొందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అస్తమయం దేశానికి తీరని లోటు అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపెల్లి రవీందర్, మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు చిందం రవి, చింతల రవిపాల్, దుబాసి కృష్ణమూర్తి, వైనాల కుమారస్వామి, వలి హైదర్, మారపల్లి కట్టయ్య, మారపల్లి రాజేందర్, వరదరాజు, భాసని మార్కండేయ, మాడిశెట్టి చిరంజీవి, దామరకొండ కొమరయ్య, వలపదాసు రాము తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేటలో..

అక్షర దర్బార్, నర్సంపేట : పదేళ్ల పాటు దేశాన్ని సుభిక్షంగా పాలించిన ఏకైక ప్రధాని మన్మోహన్ సింగ్ అని వరంగల్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు అన్నారు. శుక్రవారం అచ్చంపేటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆర్థిక శాఖ మంత్రిగా మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణలతోనే నేడు భారతదేశం ఈ స్థాయిలో ఉందని కొనియాడారు.

కాంగ్రెస్ గొప్ప నాయకుడిని కోల్పోయింది..

అక్షర దర్బార్, పరకాల : కాంగ్రెస్ పార్టీ గొప్ప నాయకుడిని కోల్పోయిందని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గోనాథ్, మెరుగు శ్రీశైలం, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, నాయకులు గూడెల్లి సదన్ కుమార్, పరకాల ఉమ్మడి మండల మీడియా ఇంచార్జ్ ధర్నా వేణుగోపాల్ , లక్కం వసంత, ఎండి షఫీ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లబెల్లిలో శ్రద్ధాంజలి ఘటిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గీసుగొండలో..

అక్షర దర్బార్, గీసుకొండ : గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన మచ్చాపూర్ లో పరకాల నియోజకవర్గం అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి పాల్గొని మన్మోహన్ సింగ్ కి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కూసం రమేష్, మహిళా అధ్యక్షురాలు జక్కుల సరిత, మాజీ ఎంపిటిసి వీరన్న,సమన్వయ కమిటీ సభ్యులు పత్తిపాక రవీందర్,దూల వెంకటేశ్వర్లు, విశ్వనాదపురం మాజీ సర్పంచ్ జాన్ను రమేష్, మంద రమేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు రవికుమార్,రమేష్, నాగరాజు, ఈర్ల ప్రవీణ్,కందికొండ రాజు,పూనమల్ల అనిల్ మరియు రాజేష్,కొల సునీల్,ప్రవీణ్, రాజలింగం, రమేష్,సతీష్, శివ, దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

అక్షర దర్బార్, నర్సింహులపేట : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల నర్సింహులపేట మండల కాంగ్రెస్ నేతలు శుక్రవారం సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్ మాట్లాడుతూ.. భారతదేశం తన అత్యంత విశిష్ట నాయకులలో ఒకరైన డాక్టర్ మన్మోహన్ సింగ్ ని కోల్పోయిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు సోమిరెడ్డి లింగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ గ్రామ పార్టీ అధ్యక్షులు రామక్రిష్ణ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చిర్ర సతీష్ గౌడ్ డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్ ఎస్ టి ఎస్ సి బి సి మైనారిటీ సెల్ అధ్యక్షులు దస్రు నాయక్ మహబూబ్ ఖాన్ గుండగాని వెంకన్న డప్పుకటి వెంకన్నయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ శ్రీనివాసరావు, ఆలువల శ్రీనివాస్ గుండాల భిక్షం ఏరానగి రమేశ్ గౌని యాదగిరి వెంకన్న యాదగిరి గౌడ్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

నెక్కొండలో నివాళులర్పిస్తున్న రంజిత్ రెడ్డి, నాయకులు

దుగ్గొండిలో నివాళులర్పిస్తున్న నాయకులు

శుక్రవారం
27.12.2024
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

ఎర్రదండు కవాతు

- హనుమకొండలో సీపీఐ భారీ ప్రదర్శన
- కమ్యూనిస్టుల పునరేకీకరణ తక్షణావసరం
- రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు

అక్షరదర్బార్, హనుమకొండ : ఎర్రదండు కదంతొక్కింది. భారత కమ్యూనిస్టు పార్టీ హన్మకొండలో భారీ ప్రదర్శన నిర్వహించింది. సీపీఐ శత వసంతాల వేడుకల సందర్భంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎర్రజెండాలు చేతబూని స్థానిక వెయ్యి స్తంభాల దేవాలయం నుండి హనుమకొండ చౌరస్తా మీదుగా పబ్లిక్ గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షత వహించగా రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీపీఐ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాగాల, పోరాటాల చరిత్ర సీపీఐ దేనని అన్నారు. దేశంలో కమ్యూనిస్టులు బలబడాల్సిన అవసరం ఉందని, అందుకు పునరేకీకరణ కావాలన్నారు. సమాజంలోని బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడేది కేవలం ఎర్రజెండా మాత్రమేనని, అట్లాంటి ఎర్రజెండా వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం గొప్ప విషయమని అన్నారు. అనేక త్యాగధనులతో నిండిన వారసత్వ పోరాటాన్ని ఉనికిపుచ్చుకొని ముందుకు నడుస్తామని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నాయిని, ప్రజాప్రతినిధులు

ఆర్థిక సంస్కరణల రూపకర్తకు

ఘన నివాళి

- మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ప్రముఖుల నివాళి
- దేశానికి చేసిన సేవలను కొనియాడిన ప్రజాప్రతినిధులు

అక్షరదర్బార్, హైదరాబాద్/సంగెం/హన్మకొండ: ఆర్థిక సంస్కరణల రూపకర్త, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు మంత్రి సీతక్క ఘనంగా నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో మన్మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మంత్రి సీతక్కతో పాటు మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, నిర్మల్ డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు, కాంగ్రెస్ మీడియా & కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మో హన్ రెడ్డి, ఇందిరా శోభన్, నాయకులున్నారు.

మన్మోహన్ సేవలు మరువలేనివి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

దేశంలో నూతన ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చరిత్రలో నిలిచిపోతారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ప్రముఖ ఆర్థికవేత్త, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో భారతదేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని రేవూరి అన్నారు. సంగెం మండల కేంద్రంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్థికవేత్తగా, అధ్యాపకుడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. మన్మోహన్ సింగ్ సేవలను దేశం ఎప్పుడు గుర్తుంచుకుంటుందని, దేశాన్ని అగ్రస్థాయి ఆర్థికశక్తిగా మార్చే దిశగా మన్మోహన్ సింగ్ నిత్యం అడుగులు వేశారని గుర్తు చేసుకున్నారు.

కేఆర్ నాగరాజు నివాళి..

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా హనుమకొండ సుబేదారిలోని క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటనీ, దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి మన్మోహన్ అని కొనియాడారు.

ఎమ్మెల్యే నాయిని, ఎర్రబెల్లి స్వర్ణ నివాళి

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు హన్మకొండ, వరంగల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేతలు ఘనంగా నివాళులర్పించారు. హన్మకొండలోని పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి తదితరులు మన్మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ... డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం గొప్ప నాయకుడిని కోల్పోయింద ని అన్నారు. ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఒక ఆర్థికవేత్తగా, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్ రావు, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మంత్రి సీతక్క

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

నర్సింహులపేటలో నాయకుల నివాళి..

మాట్లాడుతున్న పీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

నెక్కొండను మున్సిపాలిటీగా చేసి తీరుతాం..

పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

అక్షర దర్బార్, నెక్కొండ : నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా చేసి తీరుతామని పీసీసీ సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నెక్కొండ మండల కేంద్రంలోని ఆర్అండ్ బీ గెస్ట్ హౌస్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి మునిసిపాలిటీగా ఏర్పాటు చేయడానికి గల ప్రొసీజర్ ఏంటో కూడా తెలియకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గాలి సమీక్షల పేరుతో అధికారులతో ఫొటోలకు మాత్రమే పరిమితమైన మీ పరిపాలనకు అభివృద్ధే లక్ష్యంగా పని చేసే మా పరిపాలనకు చాలా తేడా ఉందన్నారు. నెక్కొండ –ఇంటికన్నె డబుల్ రోడ్డు పనులకు త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తిచేసి పనులను ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరి ప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు కొల్లి వెంకట సుబ్బారెడ్డి ఎండి అన్వర్ నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి బొమ్మరబోయిన రమేష్ ఈదునూరి సాయికృష్ణ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ గడ్డం ఆనందం కక్కర్ల ఐలయ్య ఈదునూరి ప్రభాకర్ కక్కెర్ల నాగయ్య బత్తుల సుబ్బారెడ్డి ముప్ప వెంకటేశ్వర్లు వనం ఏకాంతం గట్ల వరుణ్ సంగని వెంకన్న వడ్డే సంతోష్ రామారపు రాము ముద్రబోయిన శ్రీకాంత్ పాల్గొన్నారు.

భూ తగాదాలో మరో ప్రాణం బలి

అక్షర దర్బార్, కాటారం : భూ తగాదాకు మరో ప్రాణం బలైన ఘటన కాటారం మండలకేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. ఇప్పలగూడెంకు చెందిన దొంగిరి బుచ్చయ్య (55) అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి కుటుంబంతో కొన్నేళ్లుగా భూవివాదం నడుస్తోంది. శుక్రవారం ఉదయం ఇరు కుటుంబాల మధ్య వివాదం చెలరేగగా కర్రలతో దాడిచేసుకున్నట్లుగా సమాచారం. దీంతో బుచ్చయ్య తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. కాగా కాటారం మండలంలో ఇటీవల భూ వివాదాలతో వరుసహత్యలు చోటుచేసుకోవడం కలకలం సృష్టిస్తోంది. కొన్ని రోజుల క్రితం దేవరంపల్లి గ్రామానికి చెందిన మారుపాక సారయ్యను సొంత తమ్ముడి కుటుంబీకులే హత్య చేసిన దారుణ ఘటన విషయం తెలిసిందే.

ఆ క్వారీలో

ఇసుకాసురుడు!

అధికారులను శాసిస్తున్న ఇసుక కాంట్రాక్టర్

- దర్జాగా ఎక్స్ ట్రా బకెట్, లోడింగ్ ఛార్జ్ దందా
- హద్దులు దాటి ఇసుక తవ్వకాలు...?
- అడుగంటిపోనున్న భూగర్భ జలాలు
- అన్నారం బ్యారేజీకి ముప్పు వాటిల్లేనా..?
- చోద్యం చూస్తున్న టీజీఎండీసీ, మైనింగ్ అధికారులు

అక్షరదర్బార్, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం పరిధిలో నడుస్తున్న ఓ ఇసుక క్వారీలో ఇసుకారాజ్యం నడుస్తోంది. వారికి నచ్చినట్లుగా నిబంధనలను గాలికి వదిలేసి ఇష్టారీతిగా క్వారీని నడిపించుకుంటున్నారు. ఇసుక క్వాలిటీ బాగుండడం అడిగివారే లేకపోవడంతో సదరు కాంట్రాక్టర్ తగ్గేదేలే అంటూ స్యాండ్ మాఫియాను పెంచిపోషిస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అన్నారం బ్యారేజీకి సమీపంలోనే ఆ క్వారీ ఉండగా ఇసుక తవ్వకాలు చేపడుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి.సదరు కాంట్రాక్టర్ కు తోడుగా కొందరు స్థానిక నాయకులు పార్ట్నర్స్ గా ఉండడంతో ఆ కాంట్రాక్టర్ ఇసుక బిజినెస్ మూడు పువ్వులు.. ఆరు కాయలుగా విరాజిల్లుతున్నట్లుగా సమాచారం. ఇక పట్టించుకోవాల్సిన టీజీఎండీసీ,మైనింగ్ శాఖ అధికారులు కాస్తా మీ దందాను మీరు కానివ్వండీ మేమున్నాం కదా అంటూ సదరు కాంట్రాక్టర్ కు వత్తాసు పలుకుతున్నట్లుగా వ్యవహరిస్తున్నారని వారిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో సదరు కాంట్రాక్టర్ అక్రమ దందాకు తెరలేపి రోజుకు లక్షల్లో గడిస్తుండగా వచ్చిన లాభాల్లో సంబంధిత అధికారులకు ఎప్పటికప్పుడూ షేర్లు ఇస్తున్నట్లుగా బహిరంగంగానే చర్చలు నడుస్తున్నాయి. ఇక్కడంతా ఓపెన్ సీక్రెట్ బిజినెస్ అని నన్నెవరూం ఏం చేయలేరని సదరు కాంట్రాక్టర్ భింకం ప్రదర్శిస్తున్నట్లుగా వినిపిస్తోంది.

- హద్దుమీరి ఇసుక తవ్వకాలు...?

క్వారీల కోసం ఇసుకను వెలికి తీయడానికంటూ ప్రభుత్వ నిబంధనలు ఉంటాయి. సంబంధిత మైనింగ్ అధికారులు హద్దులు నిర్ణయించిన ప్రాంతంలోనే ఇసుక తవ్వకాలు జరగాల్సి ఉంటుంది. అయితే సదరు కాంట్రాక్టర్ మమ్మల్నీ ఎవరేం చేయలేరంటూ హద్దులు మీరి ఇసుకను ఇష్టారాజ్యంగా తవ్వుతున్నట్లుగా సమాచారం. అంతేకాకుండా పరిమితికి మించి ఎక్కువ లోతులో తవ్వుతుండగా భూగర్భ జలాలు అడగంటిపోయే పరిస్థితులు అక్కడ ఏర్పడినట్లుగా తెలుస్తోంది. ఇసుకను తీసి డంపింగ్ చేసే ప్రక్రియ బయట నిర్వహించాల్సింది ఉండగా అందుకు విరుద్ధంగా గోదావరి తీరంలోనే తవ్వకాలు చేపడుతున్నారని ఇందుకోసం ఏకంగా గోదావరిలోనే రోడ్లను వేసుకుని మరీ అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు జరుగుతుండగా ఇదేంటని ప్రశ్నించేవారే కరువయ్యారు. ఈ క్రమంలో సదరు కాంట్రాక్టర్ యాజమాన్యం ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నట్లుగా పలువురు ఆరోపిస్తున్నారు. ఇలా గోదావరి తీరాన సదరు ఇసుక కాంట్రాక్టర్ ప్రకృతిని దర్జాగా కొల్లగొడుతుండగా పట్టించుకోవాల్సిన మైనింగ్ అధికారులు మౌనంగా ఉంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

- చోద్యం చూస్తున్న టీజీఎండీసీ, మైనింగ్ శాఖలు

ఆ ఇసుక క్వారీలో అక్రమాలు జరుగుతున్నట్లుగా వస్తున్న ఆరోపణలపై స్పందించాల్సిన సంబంధిత టీజీఎండీసీ, మైనింగ్ శాఖల అధికారులు చోద్యం చూస్తున్నట్లుగా విమర్శలు వినబడుతున్నాయి.బాహాటంగానే హద్దులు దాటి తవ్వకాలు జరపడం పట్ల అటు మైనింగ్ అధికారులు మౌనం వహించడంపై వారిపై ఆరోపణలు వినిపిస్తున్నాయి.లోడింగ్ చార్జ్ పేరుతో రూ. 2 వేలు,ఎక్స్ ట్రా బకెట్ పేరుతో రూ. 2500 చొప్పున అడ్డగోలుగా వసూలు చేస్తుండగా ఇటు టీజీఎండీసీ అధికారులపైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి .ఇంతలా ఈ తతంగం జరుగతున్న సంబంధిత అధికారులు అటువైపు కనీసం కన్నెత్తి చూడకపోవడం ఏముంటుం దబ్బా అని పలువురు చర్చించుకుంటుండగా ఇక్కడంతా వారికి షరా "మామూళ్లే"నంటూ మరికొందరూ మాట్లాడుకోవడం గమనార్హం.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆ ఇసుక క్వారీలో జరుగుతున్న అడ్డగోలు అక్రమాలను అరికట్టాలని లేనిపక్షంలో క్వారీ ఎదుట మీడియా సమావేశం ఏర్పాటుచేసి అక్రమాలను ఎండగడుతామని ప్రతిపక్ష నాయకులు హెచ్చరిస్తున్నారు.

అన్నారం బ్యారేజీకి

ముప్పు వాటిల్లేనా..?

గత బీఆర్ఎస్ ప్రభుత్వం నాసిరకంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టిందని కమీషన్ల కోసమే నిర్మించారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఆ స్వరాన్ని వినిపిస్తూనే ఉంది. అందుకు మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం, అన్నారం బ్యారేజీలోని పిల్లర్ల అడుగు భాగంలో బుంగలు ఏర్పడడంతో కాంగ్రెస్ ప్రభుత్వ వాదనాలకు బలం చేకూరినట్లయ్యింది. అలాంటి అన్నారం బ్యారేజీ అతి సమీపంలోనే ఓ ఇసుక క్వారీకి అనుమతులు ఇవ్వడం పట్ల భిన్న స్వరాలు కూడా వినిపిస్తున్నా యి. ఇప్పటికే రిపేరులో ఉన్న బ్యారేజీ సమీపంలో నే ఇసుక క్వారీ వెలియడంతో దాని ప్రభావం బ్యారేజీ మీద పడేనా అంటూ పలువురు మేధావులు ప్రశ్నలు సంధిస్తున్నారు. బ్యారేజి సమీప ప్రాంతంలోనే రోడ్లు వేయడంతో పాటు మిషన్లతో ఇష్టారీతిగా తవ్వకాలు చేపట్టడం వల్ల పిల్లర్ల అడుగు భాగంలో మళ్ళీ లీకులు ఏర్పడే ప్రమాదం పొంచి ఉందన్న ఊహాగానాలు బలంగా వీస్తున్నాయి. దీనిపై ఇరిగేషన్ అధికారులు సైతం ఎప్పటికప్పుడూ ఆ ఇసుక క్వారీ తవ్వకాలపై నిఘా ఉంచి బ్యారేజీ మనుగడను కాపాడాలంటూ పలువురు కోరుతున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

రౌడీ షీటర్లను ఉక్కుపాదంతో

అణిచివేయాలి

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, హన్మకొండ: ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వ్యక్తులకతో పాటు రౌడీషీటర్లను ఉక్కుపాదంతో అణిచివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులకు పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి వుంటుందని. మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, నిజాయితీగా పనిచేయాలని, సివిల్ పంచాయితీలకు దూరంగా వుండాలని, తప్పుడు కేసు నమోదు చేయవద్దని సూచించారు. పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతిభద్రతలు అదుపు తప్పుతుందని. ప్రధానంగా ముందస్తు సమాచారంతో పాటు, రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని సూచించారు. సమావేశంలో డీసీపీలు రాజమహేంద్రనాయక్, రవీందర్, ఏఎస్పి మనాన్ భట్, అదనపు డీసీపీ రవితో పాటు ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఆపదలో అండగా నాగుర్ల..

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామం అంబేద్కర్ కాలనీకీ చెందిన కొడపాక రాధమ్మ అకాల మరణం చెందగా శుక్రవారం వారి నివాసానికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుల వెంకటేశ్వర్లు. వారితో పాటు మాజీ జెడ్పిటిసి సుమలత కరుణాకర్, మాజీ ఉప సర్పంచ్ ధర్మారావు, నాయకులు వరికెల కిషన్ రావు, నాగుర్ల సంతోష్ రావు, మోర్తాల దేవేందర్, మోహన్ బాబు, జన్ను స్వామి, విజేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేత

అక్షర దర్బార్, పరకాల : సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ మాజీ సర్పంచులు గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నడికూడ మండల సర్పంచులు నడికూడ సర్పంచ్ ఊర రవీందర్ రావు, ముస్తాలపల్లి సర్పంచ్ బొట్ల రవీందర్ ,పులిగిల్ల సర్పంచ్ సదానందం పరకాల పట్టణంలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 –23 వరకు గ్రామాల అభివృద్ధి కోసం అప్పుల చేశామని ఆ వడ్డీలు కట్టలేకపోతున్నామని, ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న గ్రామ పంచాయతీల బిల్లులన్నీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కొయ్యూర్ పీఎస్ లో తనిఖీ

రికార్డులను పరిశీలించిన డీఎస్పీ రాంమోహన్ రెడ్డి

అక్షర దర్బార్ మల్హార్ : శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలని, సాంకేతిక వ్యవస్థపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పోలీసు అధికారులు, సిబ్బందికి కాటారం డీఎస్పీ రాంమోహన్ రెడ్డి సూచించారు. మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్ ను గురువారం డీఎస్పీ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పాత నేరస్తులపై నిఘా పెట్టాలని డీఎస్పీ సూచించారు. స్టేషన్ కు వచ్చిన బాధితులకు పూర్తి భరోసా ఇచ్చేలా పోలీసు విచారణ చేపట్టాలన్నారు. ఫిర్యాదుదారుడు నేరు గా పోలీసుస్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసేలా స్నేహ పూర్వక వాతావరణం కల్పించాలని సూచించారు. దొంగతనాల నివారణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నారు. డయల్ 100, పోలీస్ విధుల పట్ల ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కాటారం సీఐ నాగార్జునరావు, కొయ్యూరు ఎస్సై నరేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శుక్రవారం
27.12.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

మంథనిలో ప్రజాస్వామ్యం ఖూనీ!

- కాంగ్రెస్ కార్యకర్తల్లా పోలీసులు
- పోలీస్ స్టేషన్ లకు కాంగ్రెస్ పార్టీ బోర్డులు పెట్టడం
- పోలీస్ వ్యవస్థను అపహస్యం చేస్తున్న ఏసీపీలు
- సోషల్ మీడియాలో ఆక్టివ్ ఉన్న వారిపై కేసులు పెట్టుండ్లు
- అన్ని వేదికలను ఆశ్రయిస్తం ఎవరినీ విడిచిపెట్టం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

అక్షర దర్బార్, కాటారం: మంథని నియోజకవర్గం లో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని చట్టాన్ని చేతిలోకి తీసుకుని అక్రమ కేసులు పెడుతున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుదారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా పని చేస్తున్న పోలీసులు తమ పద్దతి మార్చుకోకపోతే పక్కాగా పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ పార్టీ బోర్డులు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హెచ్చరించారు.రామగుండం, మంచిర్యాల ఏసీపీలు దేశంలో అత్యుత్తమైన గౌరవం ఉన్న పోలీస్‌శాఖకే మచ్చ తెచ్చారని, ఒక వార్డు మెంబర్ కాని ఓ కాంగ్రెస్ నాయకుడికి ఇంటికి వెళ్లి శాలువాలు కప్పించుకున్నారని ఆయన అన్నారు. ఒకప్పుడు పోలీస్ అధికారులు వస్తే పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి మర్యాదపూర్వకంగా శాలువాలు కప్పే వారని, కానీ ఈనాడు నాయకుడి ఇండ్లలోకి వెళ్లి పోలీసులే శాలువాలు కప్పించుకునే దౌర్భాగ్యంఎక్కడా చూడలేదన్నారు. రామగుండం, మంచిర్యాల ఏసీపీలు పోలీస్ వ్యవస్థను అపహస్యం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎవరిపేరు చెప్పితే వాళ్లపై కేసులు పెడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలోయాక్టివ్‌గా పనిచేస్తున్న వారిపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. రామగిరికి చెందిన పూదరి సత్యనారాయణగౌడ్‌పై గత ఆరు మాసాల్లో 9కేసులు నమోదు చేశారని, అందులో 4కేసులు ఒక్కరోజే పెట్టారన్నారు. ఒక్కటే అంశంపై ఒక్క వ్యక్తిపై నాలుగు కేసులు నమోదు చేశారని, అయితే ఒక్క అంశంపై కేసులు పెట్టవద్దనే నిబంధనలు ఉన్నా మంచిర్యాల, రామగుండం ఏసీపీలు బేఖాతరు చేశారన్నారు.దేశంలో గొప్ప రాజ్యాంగం ఉందని, ఆ రాజ్యాంగాన్ని రాహుల్ గాంధీ చేతిలో పట్టుకుని తిరుగుతున్నాడని, అయితే మంథనిలో మాత్రం ప్రజాస్వామ్యం మాత్రం ఖూనీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇటీవల జనగామలో ఓ వీఏఓను కలెక్టర్ తొలగిస్తే కోర్టు ఆశ్రయించాడని, ఈ క్రమంలో వీఏఓ ఎలాంటి అవినీతికి పాల్పడలేదని రుజువు కావడంతో కలెక్టర్‌పై కేసుకు కోర్టు సిఫారసు చేసిన విషయాన్నిపోలీసులు గమనించాలన్నారు. కోర్టులు, వ్యవస్థలు ఉన్నాయని, వాటిని మరిచి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. గతంలో 2010లో ఎలాగైతే పోలీసుకు కాంగ్రెస్ కండువా కప్పామో అదే రీతిలో పోలీస్ స్టేషన్‌లకు కాంగ్రెస్ పార్టీ బోర్డుల ఏర్పాటుకు సిద్దం అవుతున్నామన్నారు. చందుపట్ల రణధీర్ అనే వ్యక్తి పూదరి సత్యనారాయణగౌడ్, మల్క రామారావుపై ఫిర్యాదు చేస్తే 420 చీటింగ్ కేసు పెట్టారని, అందులో ఎవరికి సంబంధం లేదన్నారు. అలాగే మరో కేసులో పూదరి సత్యనారాయణగౌడ్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారని, అసలు అక్కడ ఎస్సీలే లేరని ఆయన వివరించారు. ఇలా భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తే ఎవరూ భయపడరని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న పోలీస్ అధికారులకు జీతాలు తాము చెల్లించే పన్నులేనని, ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరించడం సరికాదన్నారు. కాంగ్రెస్ నాయకుల ఇండ్లకు వెళ్లి వాళ్లు ఎవరి పేరు చెప్పితే వాళ్లపై కేసులు పెట్టడం మానుకోవాలని, ఇప్పటి వరకు నమోదైన కేసులపై స్పందించలేదని, పోలీసులు ఎప్పుడు పిలిస్తే అప్పుడు వెళ్లి అక్కడే తేల్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. రాజ్యంగంపై ప్రమాణం చేసి వచ్చింది కాంగ్రెస పార్టీకి పని చేయడానికా అని ఆయన ప్రశ్నించారు. దిగజారి కాంగ్రెస్ నాయకుడి ఇండ్లకు వెళ్లి శాలువాలు కప్పించుకోవడం ఎందుకని ఆయన ఎద్దేవా చేశారు. పోలీసులు నమోదు చేసిన కేసులు, కాంగ్రెస్ నాయకుల ఇండ్లకు వెళ్లి శాలువాలు కప్పించుకోవడంపై డీజీపీకి, సీఎంకు, గవర్నర్‌కు, చీఫ్ జస్టిస్‌కు దరఖాస్తు చేస్తామని, అలాగే అన్ని వేదికలను ఆశ్రయిస్తామని ఎవరిని విడిచిపెట్టమని ఆయన స్పష్టం చేశారు.

బాబోయ్ పులి

- వరంగల్ జిల్లాలో కలకలం
- నల్లబెల్లి మండలం రుద్రగూడెం శివారులో కదలికలు
- పాదముద్రలు గుర్తించిన అధికారులు
- పులి కోసం కొంతకాలంగా ఫారెస్ట్ ఆఫీసర్ల వేట
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు
- ఇటీవల కొమురంభీం, ములుగు, భద్రాద్రి జిల్లాల్లోనూ అలజడి
- వణికిపోతున్న ఏజెన్సీ పల్లెల్లు

అక్షరదర్బార్, హన్మకొండ: తెలంగాణ రాష్ట్రాన్ని.. ముఖ్యంగా గోదావరి పరివాహక ప్రాంతంలోని జిల్లాల ప్రజలను పులులు వణికిస్తున్నాయి. ఎప్పుడు ఎక్కడి నుంచి దాడి చేస్తాయో తెలియక భయంతో అల్లాడిపోతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఇంటి నుంచి కాలు బయట పెట్టాలంటేనే జంకుతున్నారు. ఇటీవల ఆదిలాబాద్, కొమురంభీం, ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సంచరించిన పులి.. తాజాగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం శివారులో తీవ్ర కలకలం రేపింది. గ్రామ శివారులో పులి సంచరిస్తున్న ట్లు అధికారులు నిర్ధారించారు. పంట పొలాల్లో పాదముద్రలను గుర్తించారు. పులి సంచారం నేపథ్యంలో రైతు లు, స్థానికులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించడంతో జనం భయాందోళనకు గురవుతున్నారు.

అక్కడా ఆనవాళ్లు..

ములుగు జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతంలో కొద్ది రోజుల కింద పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. తొలుత వెంకటాపురం మండలం, బోదాపురం, ఆలుబాక శివార్లలో రైతులు పెద్దపులి ఆనవాళ్లు గుర్తించారు. తర్వాత గోదావరి దాటి ఇవతలి వైపు మంగపేట మండలంలోకి ప్రవేశించినట్టు కనుక్కొన్న అధికారులు గ్రామాల్లో మినీ మైకుల ద్వారా దండోరా వేయించారు. పెద్దపులి జాడ దొరికే వరకు పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ ఎలాంటి ఆనవాళ్లు కనిపించినా వెంటనే సమా చారం అందించాలని అటవీశాఖ అధికారులు సూచిం చారు. ఈక్రమంలోనే ములుగు జిల్లా నుంచి భద్రాద్రి కొత్త గూడెం జిల్లా పినపాక ఏజెన్సీలోకి ప్రవేశించిన్నట్లు గుర్తించి, కరకగూడెం, గుండాల, ఆళ్లపల్లి అడవుల్లో ఆనవాళ్లను నిర్ధారించారు. ఈక్రమంలోనే ఇవాళ వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం లో పులి సంచరించడం స్థానికులను భయాందోళనకు గురిచేస్తోంది.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న దయాకర్ రావు

హరీష్ కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ..

అక్షర దర్బార్,తొర్రూరు : మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన కడెం రాజాలు–సునీత దంపతుల చిన్న కుమారుడు కడెం హరీష్ (17) క్వారీ గుంతలో పడి మృతి చెందాడు. కాగా, మృతుడి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం పరామర్శించారు. మాజీ మంత్రి వెంట తొర్రూరు మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, తొర్రూరు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాస్, అమ్మాపురం మాజీ సర్పంచ్ కడెం యాకయ్య, నాయకులు పాక యాకయ్య, మార్క శ్రీనివాస్ గౌడ్, మల్లెపూల సైదులు, డోనుక రాంబాబు, యాకసోములు పాల్గొన్నారు.

భరత్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న చల్లా

కార్యకర్తలకు అండగా ఉంటా..

-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

అక్షర దర్బార్ సంగెం : పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సంగెం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన యూత్ నాయకులు చింతిరెడ్డి భరత్ రెడ్డి తండ్రి మాధవరెడ్డి ఇటీవల మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ గూడా సుదర్శన్ రెడ్డి, పసునూరి సారంగపాణి తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అక్షర దర్బార్, నర్సింహులపేట : నర్సింహులపేట మండలంలోని రామన్నగూడెంలో గ్రామ అధ్యక్షుడు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్, బీసీ సెల్ అధ్యక్షుడు గుండగాని వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో లబ్దిదారులు జోగి శ్రావణి రూ.60వేలు, గుండగాని వెంకన్న రూ.54,500, దేశపాక మానస రూ.40వేలు, బోగోజు బ్రహ్మం రూ.15వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కొత్త నర్సింహారెడ్డి,సారయ్య, సర్వేష్, యాకూబ్ జాని, రమేష్, నవీన్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.